తెలుగు దినపత్రిక

# సిద్దిపేట పవర్

ప్రతిక్షణం ప్రజల పక్షం

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న

సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో

పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్ : 9866338848

www.siddipetpower.com

మంగళవారం | 25-02-2025 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు | సంపుటి 01 | సంచిక 38 | వెల : 06 రూ

# మతం పేరుతో వస్తున్న బిజెపికి బుద్ధి చెప్పుదాం

- ఇంక ఎన్ని రోజులు మతం పేరిట మోసం చేస్తారు
- నిరుద్యోగులకు ఒక ఉద్యోగమైన కల్పించారా
- తెలంగాణకు బడ్జెట్ లో తీవ్ర అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వం
- ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఏం చేస్తున్నారు
- ఏం సాధించారని బిజెపికి ఓటు వేయాలి
- తప్పుదారి ఒక్కసారి ఓటు వేస్తే ఆరేళ్లు బాధపడాల్సి వస్తుంది
- మన సమస్యలు మండలిలో పరిష్కరించుకునేందుకు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి
- పట్టబద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఇందూరు కళాశాలలో మరియు సిద్దిపేట అడ్వకేట్ బార్ అసోసియేషన్ లో కాంగ్రెస్ ప్రచారం
- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

సిద్ధిపేట పవర్ దినపత్రిక: మతం పేరిట ముసుగులో వస్తున్న బిజెపికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుదామని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పొన్నాల లోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో పట్టభద్రులతో. కోర్టులో బార్ అసోసియేషన్ సభ్యులతో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు ప్రచారం నిర్వహించారు.





ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలను బిజెపి మతం పేరిట మోసం చేస్తున్నారని మండిపడ్డారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు గడుస్తున్న కనీసం ఒక్క నోటిఫికేషన్ వేయకుండా నిరుద్యోగులను నట్టేట ముంచుతున్నారని అన్నారు. దేశంలో రోజురోజుకు నిరుద్యోగ సమస్య పెరుగుతూ వస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వేల ఉద్యోగాలను అందించారని అన్నారు. నిరుద్యోగులను ఉద్యోగులను మోది ఏనాడు కూడా పట్టించుకోలేదని పర్యటనల పేరు మీద టూర్లు మీద విదేశాలకు వెళ్లి వస్తున్నాడని అన్నారు. ఇన్నేళ్ల కేంద్ర బీజేపీ పాలనలో ఏ రాష్ట్రానికి అయినా న్యాయం జరిగిందా అని అన్నారు. బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగితే తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్ కిషన్ రెడ్డి నోరు మెదపలేదని అన్నారు. ఇలాంటి నాయకులను చూసి బిజెపికి ఓటు వేస్తే మనల్ని మనమే మోసం చేసుకున్న వారంఅవుతామని అన్నారు. బిజెపి రాష్ట్రానికి ఏం చేసిందని ఆ పార్టీ కి ఓటు వేయాలని ప్రశ్నించారు. తప్పుదారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేస్తే ఆ తరువాత ఆరేళ్లు మనమే బాధపడాల్సి వస్తుందని అన్నారు. స్థానికంగా ఉండే నాయకుడు నరేందర్ రెడ్డి కి ఓటు వేసి మన సమస్యలను మండలిలో మనమే పరిష్కరించుకుందామని అన్నారు. ఇతర పార్టీల నాయకులు చేస్తున్న అబద్ధపు హామీలను నమ్మి మోసపోవద్దని గ్రాడ్యుయేషన్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయ్యాజుద్దీన్ అజ్మత్ బాబా రాకేష్ మధు వహాబ్ సాయి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిలో భారీ అగ్నిప్రమాదం



మైసమ్మగూడ శివారులో ఉన్న స్కామ్ గోదాంలో ఎగిసిపడుతున్న మంటలు. స్థానిక సమాచారంతో ఘటన వద్దకు చేరుకున్న ఫైర్ సిబ్బంది. దట్టంగా నల్లటి పొగ వ్యాపించడంతో సహాయక చర్యలకు ఆటంకం. ఈఘటనలో రూ.కోటి నష్టం జరిగినట్లు సమాచారం.

## కేటీఆర్ అరెస్ట్ కాకుండా బీజేపీ అడ్డుకుంటోంది



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ అరెస్ట్ కాకుండా బీజేపీ అడ్డుకుంటోందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీర్ ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని బండి సంజయ్ ప్రశ్నిస్తున్నారని అన్నారు. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను విదేశాల నుంచి రప్పిస్తే కేటీర్ ను 24 గంటల్లో అరెస్ట్ చేస్తామని ప్రకటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ను బీజేపీ బ్లాక్మెయిల్ చేస్తోందన్నారు.

# ప్రపంచ నగరంగా ఎదుగుతున్న హైదరాబాద్



హైదరాబాద్: ప్రపంచ నగరంగా హైదరాబాద్ ఎదుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ఆగస్టులో అమెరికా పర్యటించిన సందర్భంగా ఆమ్జెన్ తో ప్రభుత్వం ఒప్పందం మేరకు మాదాపూర్‌లో ఆమ్జెన్ ఇండియా ఫెసిలిటీ సైట్ ను ప్రారంభించింది. ఆమ్జెన్ ఇండియా ఫెసిలిటీ సైట్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచిన బయోటెక్నాలజీ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్ తన మొట్టమొదటి అభివృద్ధి కేంద్రాన్ని హైదరాబాద్‌లో స్థాపించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ డి. శ్రీధర్ బాబు గారితో కలిసి గత ఆగస్టులో శాన్‌ఫ్రాన్సిస్కోలో ఆమ్జెన్ ఆర్ అండ్ డీ సెంటర్‌ను సందర్శించినప్పుడు సైంటిఫిక్ ఇన్నొవేషన్, రీసెర్చ్, బయో టెక్నాలజీ, ఫార్మా ఆవిష్కరణలలో కంపెనీ నిబద్ధతను గమనించామని చెప్పారు.టెక్నాలజీ హబ్‌గా మరింత బలపడిన హైదరాబాద్. ఆమ్జెన్ హైదరాబాద్ రావడంతో బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ఇన్నొవేషన్, టెక్నాలజీ హబ్‌గా నగరం మరింత బలపడిందని సీఎం అన్నారు. తెలంగాణ రాష్ట్రం లైఫ్‌సైన్సెస్, ఫార్మా, బయోటెక్నాలజీ రంగాల్లో ముందంజలో ఉందన్నారు. ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంలో ఎదగడం, ప్రపంచంలో చైనా ప్లస్ వన్ గమ్యస్థానంగా హైదరాబాద్‌ను ప్రపంచంలోని అగ్రశ్రేణి నగరాల్లో ఒకటిగా మార్చాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఆమ్జెన్ భవిష్యత్తులో మరింత పురోభివృద్ధి సాధించడానికి అవసరమైన సహకారాన్ని అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. పరిశోధనా రంగంలో, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, అకడమిక్ భాగస్వామ్య రంగాల్లో ఆమ్జెన్ మరిన్ని పెట్టుబడులు పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు , ఆమ్ జెన్ చైర్మన్, సీఈవో రాబర్ట్ ఎ. బ్రాడ్వే , హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్, ఆమ్జెన్ సీనియర్ వైస్-ప్రెసిడెంట్ డెరిక్ మిల్లర్ తదితరులు ప్రసంగించారు.

# ఏపీలో 5, తెలంగాణలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు




ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో త్వరలో మొత్తం 10 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. దాంతో, ఏపీలో ఐదు, తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు నేడు షెడ్యూల్ విడుదలైంది. ఏపీలో ఐదుగురు ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, డి.రామారావు, పి. అశోక్ బాబు, తిరుమలనాయుడు పదవీకాలం వచ్చే నెలతో ముగియనుంది. తెలంగాణలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, మీర్జా రియాజుల్ హసన్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశంల పదవీకాలం కూడా వచ్చే నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలో, ఆయా ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు మార్చి 3న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మార్చి 10 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. మార్చి 11న నామినేషన్ల పరిశీలన చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణకు మార్చి 13 వరకు గడువు ఇచ్చారు. మార్చి 20న ఎన్నికలు నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు కూడా మార్చి 20న పోలింగ్ ముగిశాక సాయంత్రం 5 గంటల నుంచి చేపడతారు. కాగా, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు

